Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 7013785256

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 10 విశాఖపట్నం, 9 అక్టోబరు 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పోలవరం నిర్మాణానికి మరో రూ.2 వేల 800 కోట్లు విడుదల



ఎన్‌డీఏ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక భాగస్వామి కావడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులు చకచకా వచ్చేస్తున్నాయి. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఉన్న నేపథ్యంలోనే కేంద్రం ఒక కీలక నిర్ణయాన్ని తీసుకుంది. పోలవరం నిర్మాణానికి సంబంధించి 2,800 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అందులో రూ.800 కోట్లు పాత బకాయిల కింద, 2000 కోట్ల రూపాయలు అడ్వాన్స్ కింద చెల్లించినట్లు అధికారుల వివరణ ఇచ్చారు.

నెల క్రితం 30,436 కోట్ల రూపాయల రెండో డీపీఆర్‌ను ఆమోదించింది కేంద్ర కేబినెట్. ఆ మేరకు రూ. 2,800 కోట్ల ను తాజాగా విడుదల చేసింది. దీంతో హర్షం వ్యక్తం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. మొదటి డీ పీ ఆర్ కంటే రూ. 12,157 కోట్ల అదనంగా రెండో డీ పీ ఆర్ ఆమోదం పొందడంతో ఆ నిధులను రెండేళ్లలో ఇవ్వనున్నట్టు కేంద్రం బడ్జెట్ లో పేర్కొంది. ఆ మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 6వేల కోట్లు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 6,157 కోట్లు ఇస్తామన్న కేంద్రం, తాజాగా రూ. 2,800 కోట్లను విడుదల చేసింది.

**రెండో డీపీయర్ రూ.30,436 కోట్లకు ఆమోదం**

పోలవరం నిర్మాణం దశాబ్దాల కల. దాదాపు స్వాతంత్రం వచ్చినప్పటినుంచి ఈ డిమాండ్ ఉన్నా 2004 తర్వాత దానిపై ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి. మొదట్లో దాని నిర్మాణ అంచనా రూ.10 వేల కోట్ల నుంచి ఏళ్ల గడిచే కొద్దీ అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో మొదటి డీ పీ ఆర్ ను ప్రధాని మోదీ 1.0 ప్రభుత్వం రూ. 18,279 కోట్లకు ఆమోదం తెలిపింది. అయితే భూ సేకరణ, నిర్వాసితుల పునర్నిర్మాణ వ్యవహారాలు భారీగా పెరగడంతో ఒకానొక దశలో దాని వ్యయం రూ. 30, 436 కోట్లుగా అంచనా వేసి రెండో డీ పీ ఆర్ ను పంపారు. దాన్ని మోదీ 3.0 ప్రభుత్వం నెల కిందట ఆమోదించి బ్యాలెన్స్ అమౌంట్ రూ. 12,157 కోట్లను రెండేళ్లలో ఇస్తామని బడ్జెట్ లో పేర్కొంది. ఆ మేరకు తాజాగా రూ. 2,800 కోట్లు విడుదల చేసింది.

**ప్రస్తుత అంచనా రూ. 60 వేల కోట్లు**

వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, భూ సేకరణకు చెల్లించాల్సిన బకాయిలు, నిర్వాసితుల పునర్నిర్మాణం ఖర్చు ఏటికేడు భారీగానే పెరుగుతూ ఉంది. మొదట్లో రూ. 18,257 కోట్లు, రెండో డీ పీ ఆర్ తయారు చేసింది 2018 లో అయితే అప్పుడు దాని అంచనా వ్యయం రూ. 30,436 కోట్లు. తర్వాత మళ్ళీ ఐదేళ్లు పూర్తి కావడం తో తాజాగా అది రూ. 60 వేల కోట్ల వరకు చేరి ఉంటుందని అంచనా. అయితే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన నేపథ్యంలో మొదట భూ సేకరణ చెల్లింపు అంశం పై కేంద్రం కొంత ఆలోచించినా తాజాగా రాష్ట్రం, కేంద్రం లోనూ ఎన్ డీ ఏ నే ఉండడం తో మూడో డీ పీ ఆర్ ను కూడా త్వరలోనే కేంద్రానికి పంపి ఆమోదింపచేసుకోవాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

**ప్రాజెక్టు సందర్శకుల ఖర్చు రూ. 23 కోట్లు విడుదల**

గత తెలుగుదేశం ప్రభుత్వం 2018-19 మధ్య పోలవరం నిర్మాణాన్ని సందర్శించే సామాన్య జనానికి ఉచిత బస్ లు, అక్కడ భోజన సదుపాయం కల్పించింది. అయితే తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ నిధులను ఇవ్వకపోవడం తో కాంట్రాక్టర్ హైకోర్టు కు వెళ్లడంతో 12 శాతం వడ్డీతో చెల్లించాలని కోర్టు ఆదేశించింది. దీంతో రూ. 23 కోట్లను ఆ బకాయిల కింద విడుదల చేసింది ప్రభుత్వం.

## హరియాణాలో బీజేపీ విజయం




లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రౌండ్లు ముగిసేకొద్దీ భాజపాకు ఊరట లభించింది. ఈ సారి పోలింగ్ జరిగిన రెండు రాష్ట్రాల్లో కాషాయ దళం అంచనాలకు మించి రాణించింది. దీంతో ఓ రకంగా ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిలిన షాక్ నుంచి కోలుకొన్నట్లైంది.

ముఖ్యంగా హిందీ హార్ట్‌ల్యాండ్‌కు తాళంగా భావించే హరియాణాలో పట్టు నిలుపుకోవడం కమలం పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చింది. ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో ఉండటంతో.. తాజాగా హరియాణాను కోల్పోతే ఆ ప్రభావం మిగిలిన వాటిపై పడుతుందని ప్రతిపక్షాలు ఆశలు పెట్టుకొన్నాయి. కానీ, ఈ విజయం తో భాజపా ఖాతాలోకి 13వ రాష్ట్రం చేరినట్లైంది.

హరియాణా విజయంతో 2029 ఎన్నికలకు సన్నాహాలను ఉత్సాహంగా ప్రారంభించాలన్న ప్రత్యర్థుల ఆశలపై నీళ్ల చల్లినట్లయింది. మోదీ-షా ద్వయాన్ని ఓడించడం అంత తేలిక కాదనే సంకేతాలను పంపింది.

హరియాణా చేజారితే.. మిత్రపక్షాల సాయంతో కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న ఎన్‌డీఏ కూటమిపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశముంది. ఎల్‌జేపీ, జనతాదళ్ యూ వంటి పార్టీలు సమీప భవిష్యత్తులో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కూటమిపై ఒత్తిడి పెంచే ప్రమాదం నుంచి భాజపా బయటపడినట్లైంది.

**అధికారం దక్కకపోయినా.. పుంజుకొన్న కమలం..**

మరోవైపు జమ్మూకశ్మీర్‌లోనూ ఆ పార్టీ బలమైన శక్తిగానే ఆవిర్భవించింది. గతంలో 25 సీట్లకే పరిమితమైన భాజపా ఈ సారి 29 స్థానాలను తన ఖాతాలో వేసుకొంది. నేషనల్ కాన్ఫరెన్స్ తర్వాత అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఓటింగ్ పరంగా చూస్తే అతిపెద్ద పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ కంటే దీనికే అధిక శాతం ఎక్కువ ఉండటం విశేషం. భవిష్యత్తులో పొత్తులు కుదిరితే మాత్రం అధికారం అందుకోవడం తమకు ఏమాత్రం కష్టం కాదని సంకేతాలు ఇస్తోంది. ఇప్పటికే గవర్నర్ నియమించే ఐదుగురు సభ్యుల మద్దతు కమలం పార్టీకి దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో పొత్తులు లేకపోయినా.. భవిష్యత్తులో జమ్మూ ప్రాంతంలో విస్తరించాలని భావించే పార్టీలు కచ్చితంగా భాజపాతో జట్టుకట్టే అవకాశం ఉంటుంది.

నియోజకవర్గాల పునర్విభజనలో జమ్మూ ప్రాంతానికి ప్రాధాన్యం

(మిగతా 2లో)

## విలేకరులకు శిక్షణా తరగతలు ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సీతారాం ఏచూరి ఒక నిష్కళంక నాయకుడు, పార్లమెంట్ సభ్యుడిగా, విలువలను పాటించి, ప్రజాభ్యున్నతికి పాటుపడిన వ్యక్తిగా యువతకు ఆదర్శప్రాయంగా నిలిచారని ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం ఆచార్యులు, జపాన్ ఇన్ఫర్మేషన్ స్టడీ సెంటర్ డైరెక్టర్ చల్లా రామకృష్ణ అన్నారు.

ఈరోజు ప్రజాశక్తి విలేఖరులకు నిర్వహించిన శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమములో ఆచార్య రామకృష్ణ సీతారాం ఏచూరీకి ఘననివాళులు అర్పించారు.

జర్నలిస్టులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ సూచించారు. మాజీ ఎం ఎల్ సి ఎంవిఎస్.శర్మ, ప్రజాశక్తి మేనేజర్ వెంకటేష్, మధు, అప్పలనాయుడు, తదితరులు ప్రసంగించారు.

## రేవంత్ రెడ్డిపై మంద కృష్ణ మాదిగ విమర్శలు



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ విమర్శలు గుప్పించారు. మాలలకు అనుకూలంగా ఉంటూ... మాదిగలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ తీరును నిరసిస్తూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నాలు చేయాలని చెప్పారు. కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని సూచించారు.

మాదిగలకు రేవంత్ ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని... నమ్మించి నట్టేట ముంచిందని మంద కృష్ణ విమర్శించారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్టు నటిస్తూ... మాలల కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చి, మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చారని అన్నారు. రేవంత్ వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గాయని చెప్పారు.

## స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు పదిలం - ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ , కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామిని కలిసి విశాఖ ఉక్కు కర్మాగార భవిష్యత్తు పై కీలక చర్చలు జరిపారు. కేంద్రం

(మిగతా 2లో)

## విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం పెట్టాలని, వారు ఇష్టపడి తినేలా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు, నిర్వహణ తీరుపై మంగళవారం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పథకాన్ని మరింత పక్కాగా అమలు చేయాలని, వంటకాల రుచి, ఆహార నాణ్యత విషయంలో పిల్లల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలని హితవు పలికారు. సమావేశంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ జిల్లాలో పథకం అమలు గురించి వివరాలు వెల్లడించారు. 581 పాఠశాలల్లో పథకం అమలవుతుందని, వాటిలో 315 పాఠశాలలకు అక్షయ పాత్ర, మరొక 266 పాఠశాలలకు కుకింగ్ ఏజెన్సీ ద్వారా ఆహారం అందిస్తున్నామని వివరించారు. 97.5 శాతం ఫలితాలను సాధిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో రాజీ పడొద్దని, పరిమాణం తగ్గించవద్దని అధికారులకు సూచించారు. పోషకాలతో కూడిన ఆహారం మెనూ ప్రకారం అందజేయాలని చెప్పారు. ఉదయాన్నే తప్పకుండా రాగిజావ అందజేయాలని, మధ్యాహ్నం ఇంటర్వెల్ తర్వాత చిక్కీ ఇవ్వాలని సూచించారు. రోజుకొక మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలని, పిల్లలు ఆహారాన్ని వృథా చేయకుండా పీఈటీలు దగ్గరుండి పర్యవేక్షించాలని చెప్పారు. ఆహారం వండే పరిసరాల్లో శుభ్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు, స్పెషల్ అధికారులు, తనిఖీ బృందాల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని నిర్వహణ లోపాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఆహారం తయారు చేసే ఏజెన్సీలకు నాణ్యమైన సరకులు అందజేయాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. కిచెన్ గార్డెన్ విధానాన్ని ప్రోత్సహించాలని, విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్ టెస్టులు తరచూ చేయాలని సూచించారు.

సమావేశంలో డీఈవో ఎల్. చంద్రకళ, జడ్పీ సీఈవో నారాయణమూర్తి, ఐసీడీఎస్ పీడీ జయదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## (మొదటి పేజీ తరువాయిలు)

### హరియాణాలో బీజేపీ విజయం

పెంచడం కమలం పార్టీకి కలిసొచ్చిన అంశం. దీనికి తోడు ఎల్జీ పాలనలో వేర్పాటు వాదులను బలంగా అణచివేయడంతో కశ్మీర్‌తో పోలిస్తే.. ప్రశాంతంగా ఉండే జమ్మూలో భాజపా ఇమేజ్ బలపడింది. దీంతో కశ్మీర్ కేంద్రంగా పనిచేసే పీడీపీ, ఎన్‌సీ వంటి పార్టీలు జమ్మూకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి నెలకొంది. భవిష్యత్తులో కశ్మీర్‌లో పగ్గాలు చేపట్టే పార్టీ ఏకపక్షంగా వేర్పాటు వాదాన్ని వెనకేసుకొచ్చే పరిస్థితి ఉండే అవకాశం లేదు.

**రెట్టించిన ఉత్సాహంతో మహారాష్ట్ర, ఝార్ఖండ్‌కు..**

మరికొన్ని రోజుల్లో మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో కూడా ఎన్నికల నగారా మోగనుంది. ఇక్కడ భాజపాకు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఇప్పటికే సర్వేలు చెబుతున్నా.. ఈ ఫలితాలు ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ మిత్రపక్షాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయవచ్చు. మహారాష్ట్రలో భాజపా ఇప్పటికే సర్వశక్తులు ఒడ్డి పోరాడేందుకు సిద్ధమవుతుంది.

మరోవైపు ఝార్ఖండ్ పై ఇప్పటికే భాజపా గురిపెట్టింది. ప్రధానే స్వయంగా ఇప్పటికే పలు మార్లు ఆ రాష్ట్రాన్ని సందర్శించారు. బంగ్లాదేశీయుల చొరబాట్లు, హిందువులపై దాడులు వంటి అంశాలను అక్కడ పార్టీ ఆధారంగా చేసుకొని ప్రచారం చేస్తోంది. దీనికి తోడు హేమంత్ సొరెన్ అవినీతి కేసులో అరెస్టు కావడం వంటివి కూడా ఇండియా కూటమికి ప్రతికూలంగా మారవచ్చు. మొత్తం మీద ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓ రాష్ట్రంలో అధికారం దక్కినా.. కీలకమైన హరియాణాలో రాణించకపోవడం పెద్ద ఎదురుదెబ్బనే చెప్పాలి.

### స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు పదిలం - ఎంపీ శ్రీభరత్

నుండి పూర్తి మద్దతు లభించిందని, అన్ని రకాలుగా స్టీల్ ప్లాంట్ భవిష్యత్తును రక్షించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ తెలిపారు.

**డిసెంబర్‌లో రైల్వే జోన్ ఏర్పాటు**

విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ గారు, కేంద్ర రైల్వే మంత్రితో జరిగిన సమావేశంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటును డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని, అలాగే విశాఖపట్నం-అమరావతి మధ్య కొత్త రైల్వే లైన్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని స్పష్టమైన హామీ లభించిందని ప్రకటించారు.

**మల్టీ లెవెల్ కారిడార్ త్వరలో ప్రారంభం**

విశాఖపట్నంలో మెట్రో ప్రాజెక్టు మరియు ఎలివేటెడ్ ఫ్లైఓవర్ కారిడార్ పై చర్చలు జరిపి, వీటిని త్వరలోనే ప్రారంభిస్తామని కేంద్ర రోడ్డు మరియు భవనాల శాఖా మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారు హామీ ఇచ్చారని ఎంపీ శ్రీభరత్ గారు తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు నగరంలోని కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**విశాఖ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది**

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరింత ప్రగతిని సాధించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అని ఎంపీ పేర్కొన్నారు.

భవిష్యత్‌లో విశాఖపట్నం సమృద్ధిగా అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్రతి ప్రయత్నం చేయడం కోసం, కేంద్ర ప్రభుత్వంతో కొనసాగుతున్న ఈ చర్చలను కొనసాగిస్తామనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పులు చేర్పులు తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం, మరియు ఉక్కు పరిశ్రమలో ఉద్యోగ భద్రతను మెరుగుపరచడం కోసం కృషి చేస్తామని శ్రీభరత్ తెలిపారు.

## ఘనంగా సామూహిక పసుపు కొమ్ముల పూజ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో దేవి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మంగళవారం అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంల అమ్మవారు భక్తులకు శ్రీ కనకదుర్గ దేవిగా అమ్మవారిని గా భక్తులకు దర్శనమిచ్చారు .ఆలయ మండపంలో సామూహిక మహిళలచే సహస్ర పసుపు కొమ్ములు పూజ నిర్వహించారు.భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , పెంటకోట సుబ్రహ్మణ్యం,ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ ఫ్యామిలీకే రక్షణ లేకుండా పోయింది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలోని మహిళలకు తెలుగుదేశం పార్టీ కాలకేయుల నుంచి రక్షణ కల్పించాలని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. టీడీపీ ఇప్పుడు 'తెలుగు దండుపాళ్యం పార్టీ'గా తయారైందన్న ఆమె, రాష్ట్రంలో ఎక్కడా మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా దిశ యాప్, దిశ పోలీస్‌స్టేషన్లు.. ఆ వ్యవస్థ లేకపోవడం వల్లనే ఆ పరిస్థితి వచ్చిందని వెల్లడించారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో దుర్గాట జాన్ అనే టీడీపీ నాయకుడు 16 ఏళ్ల బాలికకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేసే ఘోరమైన దుస్థితికి పాలన దిగజారిందని వరుదు కళ్యాణి ఆక్షేపించారు. ఇంత జరిగినా ఆయన కనీసం స్పందించలేదని గుర్తు చేశారు. సీఎం, డిప్యూటీ సీఎం సొంత జిల్లాలు, హోం మంత్రి నియోజకవర్గంలో దారుణంగా అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ఏ చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు.

చివరకు పోలీస్ కుటుంబాలకే రక్షణ లేకుండా పోయిందన్న ఎమ్మెల్సీ, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో సీఐ తల్లిని కిడ్నాప్ చేసి, దారుణంగా హత్య చేసిన ఘటనను ఉదహరించారు. ఇవన్నీ చూస్తుంటే అసలు మనం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నామా?. లేక ఆటవిక రాజ్యంలోనా? అన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఎన్ని కేసులుంటే అన్ని పదవులు ఇస్తామని లోకేశ్ గతంలో చేసిన ప్రకటనను గుర్తు చేసిన వరుదు కళ్యాణి, దాన్ని ఆదర్శంగా తీసుకుని టీడీపీ నేతలు అరాచకాలకు దిగుతున్నారా? అని నిలదీసారు.

రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు దారుణంగా మండుతున్నా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న ఎమ్మెల్సీ, ప్రభుత్వ పెద్దలు రెడ్ బుక్ రాజ్యాంగం మీద పెట్టిన దృష్టి నిత్యావసరాల ధరల నియంత్రణ మీద పెట్టి ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు.

గత ప్రభుత్వ హయాంలో సరుకుల ధరలు పెరిగితే, ఎంఐఎస్ (మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్) ద్వారా రూ.7758 కోట్లతో సరుకులు కొని ప్రజలకు తక్కువ ధరకు అందజేశారని గుర్తు చేశారు.

కేవలం హెరిటేజ్ సూపర్ మార్కెట్‌లో ధరలు పెంచడానికి మార్కెట్‌లో వ్యాపారులతో కుమ్మక్కై, ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదా? అని వరుదు కల్యాణి ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే, ప్రజల పక్షాన పోరాడతామని ఆమె హెచ్చరించారు.

# గీతం సైన్స్ డీన్ కు ప్రతిష్టాత్మక ఐజియు అవార్డు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రఖ్యాత భూభౌతిక శాస్త్రవేత్తలకు ఇండియన్ జియోఫిజికల్ యూనియన్ (ఐజియు) ఏటా ప్రకటించే ప్రతిష్టాత్మక "హరినారాయన్ ల్కైఫ్ ట్కెమ్ ఎఛీవ్‌మెంట్ అవార్డు 2024" కు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ ఎంపికయ్యారు. మెరైన్ జియోఫిజిక్స్‌లో జరిపిన విశిష్ట పరిశోధనలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు జాతీయ స్థాయి సెలక్షన్ కమిటి ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్‌లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో జరగనున్న ఐజియు 61వ వార్షిక సమావేశాలలో ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేయనున్నారు. సముద్ర శాస్త్ర అధ్యయనాలలో 42 సంవత్సరాల సుదీర్ఘ బోధన, పరిశోధన అనుభవం గల ప్రొఫెసర్ కృష్ణ అకాడమి ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సహ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫి (గోవా)లలో పనిచేశారు. అలాగే ప్రఖ్యాత సంస్థల్కైన ఓఎన్‌జిసి, గెయిల్, డిజిహెచ్ లకు హైడ్రోకార్బన్ నిల్వలను వెలికి తీయడంలో శాస్త్రీయ సహకారం అందించారు. ప్రొఫెసర్ కృష్ణ చేసిన సేవలకు గుర్తిపుగా ప్రతిష్టాత్మక శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డుతో పాటు జెసి బోస్ నేషనల్ ఫెలోషిప్‌లను అందుకున్నారు. ఐజియు అవార్డుకు ఎంపిక కావడం పట్ల ప్రొఫెసర్ కృష్ణ స్పందిస్తూ భవిష్యత్తులో శాస్త్ర విజ్ఞానాన్ని మరింతగా విస్తరించడానికి ప్రోత్సాహకరంగా ఈ అవార్డు ఉపయోగపడుతుందన్నారు. కాగా ప్రొఫెసర్ కృష్ణ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఇన్ ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి తదితరులు అభినందించారు.

# పోర్టు హాస్పిటల్‌ను ప్రైవేట్‌కొద్దు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ చర్యలు తక్షణమే నిలుపుదలచేసి, పోర్టు సొంత నిధులతో అభివృద్ధి చేయాలని విశాఖపట్నం పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాయి. మంగళవారం జగదాంబ వద్ద నండూరి ప్రసాదరావు భవనంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఏఐటియుసి యూనియన్ ప్రధాన కార్యదర్శి బిసీహెచ్ మసేన్, హెచ్‌ఎంఎస్ యూనియన్ ట్రెజరర్ మంగయ్య నాయుడు, సిఐటియు ఆర్గన్కైజింగ్ కార్యదర్శి వి రామలింగేశ్వర రావు, విడిఎల్ బి& డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జక్కన సత్యనారాయణ, సిఎఫ్‌టియుఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.కనకారావు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు గొర్లె చందు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ 150 పడకల సామర్థ్యంతో నిర్మించి ప్రస్తుతం 80 పడకలతో సమర్థవంతంగా పోర్టు & డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిట్కైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్‌డి క్యాజువల్ కార్మికులకు మరియు సిఐఎస్‌ఎఫ్ ఉద్యోగులు వారి వారి కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి 40వేల కుటుంబాలకు సేవలందిస్తున్నది. అటువంటి పోర్టు హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో "మల్టీ డిసిప్లైనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్" గా 300 పడకలతో ప్రైవేటు వారికి కట్టబెట్టాలనే నిర్ణయాన్ని పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. ప్రైవేట్‌వారి చేతుల్లోకి వెళితే పోర్టు & డాక్ కార్మికుల, ఉద్యోగుల కుటుంబాలు (సుమారు 40వేల మంది) ఆరోగ్య భద్రతను కోల్పోతారు. ఫలితంగా ప్రైవేటు యాజమాన్యం దయాదాక్షిన్యాలపై ఆధార పడాల్సి వస్తుంది. పోర్టుల్లో పిపిపి/బిఓటి విధానాలు విఫలమయ్యాయని గతంలో స్వయంగా 'కాగ్' (కంప్ట్రోలర్ &ఆడిటర్ జనరల్) మొట్టికాయలు వేసినా ప్రైవేట్ జపం చేయడం సరైంది కాదని దుయ్యబట్టారు.

ప్రారంభంలో హాస్పిటల్ సేవలు బ్రహ్మాండంగా ఉంటాయి. క్రమేనా సేవలన్నీ ఖరీదుగా మారిన అనంతరం ఇది ఒప్పందంలో లేదు, అది ఒప్పందంలో లేదు, ధరల పెరిగాయి, ఇది వర్తించదు, అది వర్తించదు, మీరు డబ్బులు చెల్లిస్తే గాని కుదరదని కరాఖండిగా చెబుతారు. కార్మిక కుటుంబాలపై అదనంగా మోయలేని భారం పడుతుంది. కరోనా మహమ్మారి కాలంలో ప్రయివేట్ ఆసుపత్రులు ఎంతలా దిగజారి ప్రజలను దోచుకున్నాయో మన కళ్ళ ముందు ఇంకా కనపడుతూనే ఉంది. పోర్టు హాస్పిటల్ ప్రభుత్వరంగంలో కొనసాగడంవలన ఉద్యోగుల కుటుంబాలు ప్రాణాలతో బ్రతికి బయటబట్టగలిగారని గుర్తుచేసారు.

'మెరుగైన వైద్యం అందించడం యాజమాన్యం బాధ్యత. పొందడం ఉద్యోగ, కార్మికుల హక్కు'. పోర్టు హాస్పిటల్ విషయమై ఏద్కైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఫెడరేషన్ల అభిప్రాయాలు తీసుకుంటామని హామీ ఇచ్చి మాటతప్పింది. ఏపీ హైకోర్టు సైతం హాస్పిటల్ విషయంలో కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పింది. కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ ప్రైవేటుకు ఇవ్వడానికి యాజమాన్యం మరియు ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకెళ్లడం అప్రజాస్వామికం. పిపిపి పద్ధతిలో ప్రైవేటు వారికివ్వరాదని, దానికి బదులుగా నిరంతరం లాభాలతో నడుస్తున్న విశాఖ పోర్టు సొంత నిధులతోనే పోర్టు ఆసుపత్రిని అత్యంత మల్టీ-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను, ల్యాబ్ టెక్నీషియన్ లను, అవసరం ఐన అన్ని లేటెస్ట్ ఏక్విప్మెంట్ కొని స్పెషల్కైజ్డ్ స్టాఫ్ ను నియమించాలి, నాణ్యమైన మందులను ఇవ్వాలని డిమాండ్ చేసారు.

# సాలాపు వానీ పాలెంలో బోరు నిర్మాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 84 వ వార్డులో జీవీఎంసీ వాటర్ మెయింటినెన్స్ కి 6 లక్షలు నిధులు మంజూరైన సందర్భంగా విలీన గ్రామాలు సాలాపు వాని పాలెం గ్రామం ప్రజలు మంచినీటి ఎద్దడి ఉందని కార్పొరేటర్ చిన్నతల్లి దృష్టికి తీసుకొని వెళ్లడంతో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదన మేరకు నిధులు మంజూరయ్యాయని కార్పొరేటర్ చినతల్లి నీలబాబు తెలియజేశారు. మంగళవారం సాలాపువానిపాలెం గ్రామంలో ఇంజనీరింగ్ సిబ్బంది సమక్షంలో 84వ వార్డ్ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు సమక్షంలో బోరు నిర్మాణ పనులు చేపట్టారని, 200 అడుగులు పైపులు వేసి నిరంతరం వాటర్ వచ్చే విధంగా పరీక్షలు నిర్వహించిన అనంతరం ఈ పనులు చేపట్టారని నీలబాబు అన్నారు. వార్డు పరిధిలో ఈ నిధులతో పైపులు మరమ్మత్తులు, బోరు మరమ్మత్తులు వంటివి గుర్తించి వార్డులో ప్రజలతో మాట్లాడి పనులు చేపడుతామని నీలబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలాపు మోహన్ సాలాపు రమణ సాలాపు అప్పారావు ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

బుధవారం 09 -10-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం,శరదృతువు
ఆశ్వయుజ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. షష్ఠి ఉ. 07.24 తె సప్తమి |
| నక్షత్రం | : మూల రా. 01.29 |
| వర్జ్యం | : ఉ. 09.01 ల 10.40 |

# ఏడో రోజు- మహాలక్ష్మి



శ్లోకం: లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం దాసీ భూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాంబీ శ్రీ మన్మంద కటాక్ష లబ్ధ విభవత్ బ్రహ్మేంద్ర గంగాధరాం, త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియాం

రెండు చేతులలో మాలలను ధరించి, అభయవరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, గజరాజు సేవిస్తుండగా శ్రీమహాలక్ష్మి రూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. మహాలక్ష్మీ సర్వమంగళకారిణి, ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ముల సమష్టి రూపమే మహాలక్ష్మీ. డోలాసురుడు అనే రాక్షసుడిని వధించింది. శక్తి త్రయంలో మధ్య శక్తి. మహాలక్ష్మిని ఉపాసిస్తే ఫలితాలు త్వరితంగా కలుగుతాయి. యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ సంస్థితా అంటే అన్ని జీవలలోనూ ఉండే లక్ష్మీస్వరూపం దుర్గాదేవని చండీసప్తశతి చెబుతోంది. శరన్నవరాత్రులలో మహాలక్ష్మిని పూజిస్తే సర్వ మంగళ మాంగల్యాలు కలుగుతాయి.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవాలు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ వ్యాఘ్రువాహిని దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, ఉదయం బేడసేవ శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి గోపూజ నిర్వహించారు, చిన్నారుల లవకుశలో నృత్యాలు ప్రదర్శన భక్తులు ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో అంగరంగ వైభవంగా దుర్గాదేవి సారే జ్యోతులు ఊరేగింపు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడలో యంగ్ మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రులు మహోత్సవ సందర్భంగా సోమవారం రాత్రి దుర్గాదేవి యొక్క సారే, జ్యోతులు ఊరేగింపు గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భవానీలు, భక్తులు పాల్గొన్నారు. ఊరేగింపు అనంతరం భవానీలకు, భక్తులకు అసోసియేషన్ సభ్యులు టిఫిన్ ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు, ద్వారపూడి శ్రీనివాసరావు, రొంగాలి అప్పలనాయుడు,గండి శ్రీనివాసరావు, చుక్క గోపి బొడ్డు బుజ్జి, గండి సురేష్, గండి అప్పారావు, తేలు రమణజీ, బండారు ఆనంద్, చుక్క అప్పలనాయుడు, నీల బాబు భవాని, వెల్డింగ్ నాయుడు బావని, గణేష్ భవాని, బండారు నాయుడు భవాని, చీపురుపల్లి నాయుడు భవాని తదితరులు పాల్గొన్నారు.

## దువ్వాడలో 50 కిలోల గంజాయి స్వాధీనం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దువ్వాడ రాజీవ్ నగర్ ప్రాంతంలో ఓ ఇంటిలో అక్రమంగా నిలువ చేసిన 50 కిలోల గంజాయిని పట్టుకున్న దువ్వాడ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు. గంజాయిని నిల్వచేసిన 8 మందిని అదుపులో తీసుకున్న పోలీసులు. పట్టుబడిన వారిలో ఇద్దరు మహిళలు అందులో ఒక మైనర్ బాలిక. ముంచంగిపుట్టు నుంచి గంజాయిని తీసుకువచ్చి రాజీవ్ నగర్ లో ఓ ఇల్లు అద్దెకి తీసుకొని నిల్వ చేసినట్లు సమాచారం.. మూడు ద్విచక్ర వాహనాలు , ఒక ఆటో స్వాధీనం.

విశాఖ సమాచారమ్
బుధవారం 09-10-2024

# అతిథి దేవో భవ

తిథి, వార, నక్షత్రాలతో నిమిత్తం లేకుండా వచ్చేవారు అతిథులు. భోజన సమయానికి వచ్చినవారు అభ్యాగతులు. వారు కూడా అతిథులే! ఇంటికి వచ్చే అతిథి సాక్షాత్తూ భగవంతుడే అని చెప్తున్నది ఆర్ష ధర్మం. దేవుడే అతిథి రూపంలో వచ్చి, ఆయనకు సేవలు చేసే భాగ్యం కల్పిస్తాడని మన పూర్వీకులు భావించేవారు. అతిథిని దేవుడితో పోల్చడం ఎందుకు? అంటే, మనం ఎంత సంపాదించినా, ఎన్ని ఆడంబరాలున్నా దేవుడికి నేరుగా సమర్పించలేం. దేవుడు అనుగ్రహించిన దానికి కృతజ్ఞతగా అతిథిలో దేవుణ్ని దర్శించి, యథాశక్తి వారిని తృప్తిపరచడం మన సంప్రదాయంగా వస్తున్నది.

'మాతృ దేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథి దేవోభవ' అని వేదవాక్కులు. తల్లిదండ్రులతో రక్తసంబంధం, గురువుతో జ్ఞాన సంబంధం ఉంటుంది. కానీ, అతిథి దైవసంబంధి. అందుకే ఎవరైనా ఇంటికి రాగానే సాదరంగా ఆహ్వానించి, కాళ్లకు నీళ్లిచ్చి, క్షేమ సమాచారాలు తెలుసుకోవాలి. ఆతిథ్యం అంటే శక్తికి మించి సత్కారాలు చేయడం, రకరకాల పిండి వంటలతో పరమాన్నాలు వడ్డించాల్సిన పనిలేదు. వచ్చిన అతిథిని ఆత్మీయంగా ఆదరించడమే ప్రధానం. ఉన్నదాంట్లో ఉన్నతంగా అతిథ్యం ఇవ్వడం ముఖ్యం. 'ఈ ప్రపంచంలో మనదంటూ ఏదీ లేదని, ఇచ్చేవాడు, పుచ్చుకునేవాడు ఇద్దరూ బ్రహ్మ స్వరూపులే' అని పేర్కొంటుంది యోగవాశిష్ఠం. ఇద్దరి రూపాల్లో తేడా ఉందేమో కానీ, ఇద్దరిలోనూ అంతర్యామి భగవంతుడే!

అతిథిని ఎలా ఆదరించాలో అనేక పురాణగాథలు తెలియజేస్తున్నాయి. రంతిదేవుడు అనేక దానధర్మాలు చేసేవాడు. గొప్ప తపశ్శాలి. ఆహార పదార్థాలు వదిలిపెట్టి కేవలం మంచినీళ్లు తాగుతూ తపస్సు చేస్తుండేవాడు. ఒకసారి రంతిదేవుడు కుటీరంలో ఉండగా, ఒకవ్యక్తి అతిథిగా ఆయన దగ్గరికి వచ్చాడు.

అప్పుడు అతనితో 'అన్నం లేదు కొన్ని మధురాంబులున్నవి త్రావుమన్న' అని ఆప్యాయంగా ఆతిథ్యం ఇస్తాడు రంతిదేవుడు. రాకరాక తన ఇంటికి వచ్చిన కుచేలుడిని శ్రీకృష్ణుడు ఆదరించిన విధానం స్నేహధర్మానికి తలమానికంగా నిలిచింది. స్నేహితుడికి అనితరమైన ఆతిథ్యాన్ని ఇవ్వడమే కాకుండా, అష్ట ఐశ్వర్యాలూ అనుగ్రహించాడు శ్రీకృష్ణుడు. వివేకానందుడు అమెరికా వెళ్లినప్పుడు ఆయన రూపాన్ని అందరూ చులకనగా చూశారు. కానీ, ఒక మహిళ మాత్రం స్వామివారికి ఆతిథ్యం ఇచ్చింది. ఆమె ఇంట్లో అతిథిగా ఉంటూనే వివేకానందుడు అమెరికాలో తన ప్రసంగాలు కొనసాగించారు. ఆతిథ్య ధర్మాన్ని చెట్ల ద్వారా తెలుసుకోవచ్చు. ఎవరో నాటిన మొక్కలు, పెద్దయ్యాక పూలను, కాయలను మనకందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే, సమస్త ప్రాణికోటి ఈ భూమిపైకి వచ్చిన అతిథులే! తన వనరులన్నీ మనకు ఇచ్చి, బతుకడానికి అవకాశాలు కల్పించి.. భూదేవి మనందరికీ ఘనమైన ఆతిథ్యాన్ని ఇస్తున్నది. అతిథిగా అవనిపైకి వచ్చిన మనం.. మరో అతిథిని ఇతోధికంగా ఆదరించడం కర్తవ్యంగా భావించాలి.

పూర్వం వాహన సౌకర్యాలు అంతగా ఉండేవి కావు. ఒక ఊరి నుంచి మరో ఊరికి ఎండ్లబండ్లలో, కాలినడకన వెళ్లేవారు. భోజన వేళకు ఏదైనా గ్రామానికి చేరుకొని, 'బాటసారులకు భోజనాలు పెట్టేవారు ఎవరైనా ఉన్నారా?' అని అడిగివెళ్లేవాళ్లు. ఎండపూట ఎవరైనా అతిథులు భోజనానికి వస్తారని కొన్ని కుటుంబాల్లో ప్రత్యేకంగా వంటలు పక్కనపెట్టేవారు కూడా! కాలంతోపాటే సంప్రదాయాల్లోనూ మార్పులు వచ్చాయి. పూటకూళ్ల ఇండ్లు మొదలయ్యాయి. హోటళ్లు పుట్టుకొచ్చాయి. వాటిసంగతి అటుంచితే, అయినవారింటికి కూడా భోజనవేళకు వెళ్తే ఇబ్బందిగా భావిస్తారనుకొని, హోటల్లో ఎంగిలిపడాల్సిన పరిస్థితులు వచ్చేశాయి. కానీ, అతిథిని గౌరవించడం, వారికి భోజన సత్కారాలు చేయడం మన పురోగతికి దోహదం చేస్తుందని గుర్తెరగాలి. ఇంటికి వచ్చిన శత్రువునైనా ఆదరించాలని మన సంస్కృతి చెప్తున్నది. ఇంట్లో ఆహారపదార్థాలు తక్కువగా ఉంటే, యజమాని ఉపవాసం ఉన్నా.. అతిథిని సంతృప్తిపరచాలని ధర్మశాస్త్రం చెప్తున్నది. ప్రాణాధారమైన అన్నపానాలను అతిథికి భక్తిశ్రద్ధలతో సమర్పించడాన్నే అతిథి యజ్ఞం అంటారు. ఇంటికి వచ్చిన వ్యక్తి సంతృప్తి చెందితేనే యజ్ఞఫలం దక్కుతుంది. అతిథి ఆశీస్సులు అందుకోవడం అంటే, భగవంతుడి అనుగ్రహం పొందడమే!

ఈస్ట్ కోస్ట్ రైల్వే
పే & యూజ్ టాయిలెట్స్
ఇ-వేలం
వేలం క్యాటలాగ్ నెం. CAT-PnU-00032
(1) లాటు నెం./క్యాటగిరి. PnU-WAT-VZM-Toi-16-22-2 (పే & యూజ్ టాయిలెట్స్)
వివరణ: విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద పే & యూజ్ టాయిలెట్స్ ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ చేయుట.
(2) లాటు నెం./క్యాటగిరి. PnU-WAT-RGDA-Toi-38-23-1 (పే & యూజ్ టాయిలెట్స్)
వివరణ: వాల్తేరు డివిజన్ నందలి రాయగడ రైల్వే స్టేషన్ వద్ద 03 సంవత్సరాల కాలంపాటు పే & యూజ్ టాయిలెట్స్ ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ చేయుట.
లాటు ప్రారంభ తేదీ & సమయం: 15.10.2024న 1100 గంటలు (రెండు వ.నెంబర్లు కొరకు), లాటు ముగింపు తేదీ & సమయం: 15.10.2024న 1130 గంటలు (వ.నెం.1 కొరకు) మరియు 1140 గంటలు (వ.నెం. 2 కొరకు).
కనీస పెంపుదల (%): 0.2%. లాటు స్టేటస్: డ్రాఫ్ట్ క్యాటలాగ్ నందు కొత్తది.
పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు
PR-596/P/24-25

# తెలుగు భాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



విజయనగరం, (విశాఖ సమాచారమ్): అమ్మ వంటి మాతృభాషను గౌరవించుకోవాలని, తెలుగు భాషను పరిరక్షిం చుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు .విజయనగరం జిల్లాలో ఆయన పర్యటిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఏకైక కవి సుద్దాల అశోక్ తేజ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం పరిపాలన అధికారి డాక్టర్ ఎస్ వి ఎస్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# జిల్లాలో "పల్లె పండగ" వారోత్సవాలకు ప్రణాళిక సిద్ధం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్టణం, అక్టోబర్ 08 : విశాఖపట్టణం జిల్లాలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు "పల్లె పండగ" వారోత్సవాలను ప్రణాళికాయుతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రూ.29.04 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ మండలాల పరిధిలో 322 పనులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. లేబర్ బడ్జెట్ కూడా రూపొందించుకున్నామని దాని ప్రకారం పనులను చేపడతామని వెల్లడించారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న పల్లె పండగ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.

జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి కార్యక్రమంలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాలో చేపట్టదలచుకున్న పనుల గురించి డిప్యూటీ సీఎంకు వివరించారు. గ్రామ సభల్లో గుర్తించిన పనులను నోటిపై చేశామని, ఆ మేరకు గ్రామీణ మండలాల పరిధిలో 322 పనులను గుర్తించామని చెప్పారు. రూ.24.09 కోట్లతో చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.21.09 కోట్ల బడ్జెట్ అంచనాలను ఆన్ లైన్లో అప్ లోడ్ చేశామని మిగిలిన వివరాలను త్వరితగతిన నివేదిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని స్థాయిల అధికారులకు పల్లె పండగ కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించామని, అందరినీ సంసిద్ధం చేశామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం సంక్రాంతి నాటికి అన్ని పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పనుల నిర్వహణకు సంబంధించి అవసరమైన మడిసరుకును, పరికరాలను సమ కూర్చుకుంటున్నామని వివరించారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుకను పక్క జిల్లాల నుంచి తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా విశాఖపట్టణం జిల్లాకు తూర్పుగోదావరి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల పరిధిలో 27 అదనపు రీచ్ లు కేటాయించారని డిప్యూటీ సీఎంకు వివరించారు.

వీసీలో జిల్లా కలెక్టర్ తో పాటు జడ్పీ సీఈవో నారాయణమూర్తి, డీపీవో శ్రీనివాసరావు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షి అమ్మవారి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలలో మంగళవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు, మండపంలో కుంకుమ పూజలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, కన్వీనర్ పండూరు సత్యనారాయణ,ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రీస్ అప్పలాచారి, పెదపాటి శ్రీను, శొంఠ్యాణమల్లిబాబు, పొన్నాడ లక్ష్మణ్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సాగునీటి సంఘాల ఎన్నికల ఏర్పాట్లపై జల వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నారు.వీడియోకాన్ఫరెన్స్ లో జల వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ షెడ్యూలు ప్రకారం సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులపరిధిలో జరిగిన పనులలో సాగునీటి సంఘాలు పర్యవేక్షణ లేకపోవుట వలన నాణ్యత లోపించిందన్నారు. సాగునీటి పారుదల వ్యవస్థలో రైతులను భాగస్వామ్యం చేస్తూ, సాగునీటి సంఘాలను బలోపేతం చేయుటకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవిన్యూ, సాగునీటి పారుదల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ మాట్లడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఓటరు లిస్టులను సిద్దంచేయాలని తెలిపారు. రెవిన్యూ, సాగునీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నియమ,నిబంధనలను పాటించి ఎన్నికలను నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో అనకాపల్లి ఆర్.డి.ఒ. షేక్ ఆయేషా, నరీపట్నం ఆర్.డి.ఒ. వి.వి.రమణ, నీటిపారుదల శాఖ ఇఇ ఎ.త్రినాధ్, డిఇలు, ఎఇలు, పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ్యులు అభిషేక ఘనంగా జరిగాయి , . ఈ కార్యక్రమంలో. ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాంద్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ, శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడమాంబ ఉత్సవ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గొలగాం, శంకరం లలో పొలం పిలుస్తుంది




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని గొలగాం మరియు శంకరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ముందుగా వరి పొలాలను సందర్శించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ప్రస్తుతం వారిలో ఆకు ముడత మరియు పొడ తెగులు ను పరిశీలించడం జరిగింది వీటి నివారణకు హెక్సా కొనజోల్ అనే మందును రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి మరియు ఎసిఫేట్ 1.5 గ్రామ్స్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించడం జరిగింది ప్రస్తుత పంటకు రైతులు అందరూ వారిలో ఎకరానికి 25 కేజీలు యూరియా మరియు 15 కేజీలు పటాస్ వేయవలసిందిగా సూచించడం అయినది రైతులందరూ ఈ పంటలో నమోదు చేయించుకున్నందుకు అందరికీ ధన్యవాదములు తెలపడం అయినది శంకరం గ్రామంలో గత సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన 130 మంది రైతులకు నష్టపరిహారం వారి ఖాతాలకు ఎకరానికి 10000 చొప్పున ప్రభుత్వం నుంచి అందించడం జరిగింది ఉద్యాన శాఖ నుంచి జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రభాకర్ రావు గారు మరియు ఉద్యాన అధికారి లావణ్య శంకరం సర్పంచ్ పసుపులేటి లక్ష్మి శంకరం వ్యవసాయ సహాయకురాలు పద్మిని మరియు గొలగం వ్యవసాయ సహాయకుడు అజయ్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది ప్రస్తుతం రైతులకు కావలసిన యూరియా తుంపాల సొసైటీ నందు అందుబాటులో ఉన్నది కావున రైతులందరూ యూరియా కావలసిన వాళ్లు తుంపాల సొసైటీ నుంచి తీసుకోవాల్సిందిగా తెలపడం జరిగింది



తిరుపతిలో మంగళవారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అధ్యక్ష్యతన జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోకవర్గ సమన్వయకర్తల సమావేశంలో తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు.

# బొలిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన బైరా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి ఎన్నికల కోఆర్డినేటర్ బొలిశెట్టి శ్రీనివాసరావు మాతృమూర్తి సంజీవమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలిసి ప్రముఖ పారిశ్రామికవేత్త బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బైరా దిలీప్ చక్రవర్తి బొలిశెట్టి స్వగృహానికి వచ్చి పరామర్శించారు. ,తల్లి రుణం ఎవరూ తీర్చలేనిది సృష్టికి ప్రతి సృష్టి తల్లని శ్రీనివాసరావు ను ఓదార్చి తమ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట బైరా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మానాయుడు మామిడి చిన్నారావు కరణం, శ్రీను ఆకేటి శాంతి చీపురుపల్లి సూర్య నారాయణ,సాలాపు మోహన్ శ్రీరామదాసు గోవిందరావు చందనాల ప్రసాద్ మహదాసు లోవరాజు కోట్ని అయ్యన్నదొర గేదెల వెంకటరావు కసిరెడ్డి సూరిబాబు తిమ్మాపాత్రుని రమేష్ బొలిశెట్టి భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.



# సీతాఫలం తింటే ఇమ్యూనిటీతో పాటు గుండె ఆరోగ్యం రెట్టింపు!



సీతాఫలం అనేది ఒక రుచికరమైన మరియు పోషక విలువలతో నిండిన పండు. ఇది దక్షిణ అమెరికా దేశాలతోపాటు మనదేశంలోనూ విరివిగా పండుతుంది. పండుగా తినడంతోపాటు స్వీట్లు, జెల్లీలు, ఐస్‌క్రీములు, జామ్‌లు చేస్తుంటారు. సీతాఫలం అమృతఫలాన్ని తలపించే సీతాఫలాన్నే కస్టర్డ్ యాపిల్ అని షుగర్ యాపిల్ అని పిలుస్తారు. ఇది రుచికరమైనంత మాత్రమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

**1. జీర్ణక్రియకు సహకారం:**సీతాఫలంలో పీచు ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

**2. ఇమ్యూనిటీ మెరుగుదల:** సీతాఫలంలో విటమిన్ C అధికంగా ఉంటుంది, ఇది శరీరంలో యాంటీ ఆక్సిడెంట్‌లను పెంచి ఇన్ఫెక్షన్ల నుండి రక్షణను అందిస్తుంది.

**3. ఎముకల బలవృద్ధి:**సీతాఫలంలో కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి అవసరం. ఎముకలు బలంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది.

**4. గుండె ఆరోగ్యం:**ఈ పండులో పొటాషియం మరియు మెగ్నీషియం సమృద్ధిగా ఉండటంతో, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**5. రక్త హీనత నివారణ:**సీతాఫలంలో ఐరన్ కూడా ఉంటుందంటూ చెప్పబడింది, ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి, రక్త హీనతను (అనిమియా) నివారించడంలో సహాయపడుతుంది.

**6. శక్తిని పెంచడం:**ఈ పండులో సహజ చక్కెరలు ఉన్నాయి, ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అలసటను తగ్గించడంలో సహాయపడుతుంది.

**7. చర్మం మరియు జుట్టు ఆరోగ్యం:**సీతాఫలంలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్లు ఉండటం వలన చర్మం మరియు జుట్టు ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుంది. ఇది చర్మంలో కాంతిని ఇచ్చి, వృద్ధాప్య లక్షణాలను తగ్గించగలదు.

**8.గర్భిణీ స్త్రీలకి ఉపయోగం:**సీతాఫలం గర్భిణీ స్త్రీలకు మంచిదని చెప్పబడింది. ఇది శిశువుల మెదడు అభివృద్ధికి అవసరమైన పోషకాలను అందిస్తుంది.

**9. కంటి దృష్టి మెరుగుదల:**ఇందులో ఉండే విటమిన్ A కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కంటి దృష్టిని కాపాడేందుకు సహకరిస్తుంది. సీతాఫలంలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉండటం వల్ల మనకు మంచి నిద్ర వస్తుంది. సీతాఫలం పోషకాలు అధికంగా ఉండే పండు కావడంతో, క్రమం తప్పకుండా దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది.

# బరువు తగ్గాలని చపాతీలు తింటే



చపాతీలు అనేది భారతీయ వంటకం. ఇవి గోధుమ పిండితో చేస్తారు. చపాతీలు అల్పాహారం గాను, మధుమేహం ఉన్నవారు ఎక్కువగా ఒక పూట చపాతీలను తింటారు. చపాతీలను నూనె లేకుండా కాల్చితే వాటిని పుల్కాలు అని అంటారు. స్థూలకాయం ఉన్నవారు వీటిని తింటుంటారు. ముఖ్యంగా పంజాబ్ వంటి రాష్ట్రాలలో ఇది ప్రధాన ఆహారం. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా చపాతీలకు మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా అధిక బరువు ఉన్న వారు చపాతీలను తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే చపాతీలను తినడం ద్వారా లాభాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**చపాతీలు తినడం వల్ల వచ్చే నష్టాలు** :మైదా వంటి శుద్ధి చేసిన పిండితో చేసిన చపాతీలలో పోషక విలువలు తక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచి, బరువు పెరగడానికి దారితీయవచ్చు.ఎక్కువ నూనెలో వేయించిన చపాతీలు కొవ్వు పదార్థాలను పెంచి, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి.అధికంగా చపాతీలు తినడం వల్ల కూడా బరువు పెరుగుతుంది.చపాతీలను ఏ ఇతర ఆహారాలతో కలిపి తింటున్నారు అనేది కూడా ముఖ్యం.

**చపాతీలు తినడం వల్ల కలిగే కొన్ని సాధారణ నష్టాలు:**ఎక్కువ కేలరీలు మరియు కొవ్వు పదార్థాలు ఉండటం వల్ల బరువు పెరగడానికి దారితీస్తుంది.మైదా వంటి శుద్ధి చేసిన పిండితో చేసిన చపాతీలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి.కొంతమందికి గోధుమ పిండి అలర్జీ ఉండవచ్చు. ఇది జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. మైదా వంటి శుద్ధి చేసిన పిండితో చేసిన చపాతీలు పోషక విలువలు తక్కువగా ఉంటాయి.

**ఆరోగ్యకరమైన చపాతీల కోసం:** మైదాకు బదులుగా గోధుమ పిండిని ఉపయోగించండి.లేదా నూనె వాడకుండా తవాలో వేయించండి.గోధుమ పిండితో పాటు జొన్నలు, రాగి వంటి ఇతర పిండిని కలిపి ఉపయోగించండి.ఆరోగ్యకరమైన కూరగాయలు, పప్పులతో కలిపి తినండి.ఏ ఆహారమైనా అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. చపాతీలను సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిది.

# మొలకలను అల్పాహారంగా తీసుకుంటే మీ శరీరానికి రెట్టింపు శక్తి

అల్పాహారంగా తీసుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మొలకలు అంటే ధాన్యాలు, పప్పులు లేదా గింజలు నీటిలో నానబెట్టి కొద్ది రోజుల తర్వాత మొలకలు వచ్చేలా చేసిన ఆహారం. ఇవి పుష్కలంగా పోషకాలు కలిగి ఉంటాయి, మరియు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇక్కడ మొలకలను అల్పాహారంగా తీసుకోవడం ద్వారా పొందే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు ఉన్నాయి:

**1. అధిక పోషకాలు:**మొలకల్లో విటమిన్‌లు, మినరల్‌లు, ఫైబర్, మరియు ప్రోటీన్‌లు అధికంగా ఉంటాయి. మొలకలు వేస్తే, వాటిలోని పోషక విలువలు పెరుగుతాయి. ముఖ్యంగా విటమిన్ C, B-కాంప్లెక్స్, మరియు విటమిన్ E లాంటి పోషకాలు ఎక్కువగా లభిస్తాయి.

**2. జీర్ణశక్తి మెరుగుదల:**మొలకలను తినడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. మొలకలు తేలికగా జీర్ణం అయ్యే ఆహారం కావడంతో, ఇబ్బంది లేకుండా జీర్ణమవుతాయి. మొలకల్లో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి, మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది.

**3. ప్రోటీన్ రిచ్ ఆహారం:**మొలకల్లో ప్రోటీన్ చాలా శాతం లభిస్తుంది, ప్రత్యేకంగా పప్పులు, శెనగలు వంటి వాటి మొలకల్లో అధికంగా ప్రోటీన్ ఉంటుంది. ఇది మాంసాహారాన్ని తగ్గించి, ప్రోటీన్ అవసరాలను తేలికగా తీర్చగలగడం వలన, ఇది శాకాహారులకు మంచి ఆహారంగా ఉపయోగపడుతుంది.

**4. బరువు తగ్గడంలో సహాయం:**మొలకలు తక్కువ క్యాలరీలు కలిగి ఉంటాయి, కానీ పోషకాలు ఎక్కువ. ఈ కారణంగా, బరువు తగ్గాలనుకునే వారు వీటిని అల్పాహారంగా తీసుకోవడం ద్వారా తమ బరువును సమర్థవంతంగా నియంత్రించవచ్చు. ఈ ఆహారం తేలికపాటి కానీ పోషకమైనది కాబట్టి, ఆకలిని తగ్గిస్తుంది మరియు ఎక్కువకాలం తృప్తిగా ఉంచుతుంది.

**5. ఇమ్యూనిటీ పెంపు:**మొలకల్లో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. మొలకల్లో ఉండే విటమిన్ C శరీరాన్ని వింత రోగాల నుంచి రక్షించడంలో సహాయ పడుతుంది. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

**6. హృదయ ఆరోగ్యం:**మొలకల్లో ఫైబర్ మరియు పుట్టుమటుకులాంటి పోషకాలు అధికంగా ఉండటంతో, ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఫలితంగా, హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా, ఈ మొలకలు రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మరియు రక్తపోటు నియంత్రణలో సహాయపడతాయి.

**7. బ్లడ్ షుగర్ నియంత్రణ:**మొలకల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ కారణంగా, మొలకలు మధుమేహం ఉన్న వారికి చాలా మంచివి. వీటిని తరచుగా తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ లెవెల్స్ క్రమంలో ఉంటాయి.

**8. న్యూట్రియంట్ అబ్సార్ప్షన్ మెరుగుదల:**మొలకల్లో ఎంజైములు అధికంగా ఉంటాయి, ఇవి శరీరంలో పలు పోషకాలను చురుకుగా గ్రహించడంలో సహాయపడతాయి. తద్వారా శరీరానికి అవసరమైన విటమిన్‌లు మరియు ఖనిజాలు సులభంగా అందుతాయి.

**9. క్యాన్సర్ నిరోధక లక్షణాలు:**మొలకలు యాంటీ-క్యాన్సర్ లక్షణాలను కలిగి ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ పట్ల పోరాడి, క్యాన్సర్ కణాల అభివృద్ధిని నిరోధించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా, బ్రోకోలీ మొలకలు క్యాన్సర్ నిరోధకతలో ప్రముఖంగా ఉపయోగపడతాయి.

**10. చర్మ ఆరోగ్యం, కాంతి:**మొలకల్లో ఉన్న విటమిన్ E మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మానికి తగినంత పోషణను అందించి, చర్మాన్ని కాంతివంతంగా మరియు ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

మొలకలను అల్పాహారంగా తీసుకోవడం అనేది ఆరోగ్యకరమైన మరియు పోషక విలువలతో నిండిన ఆహారపు ఎంపిక. ఇవి బరువు తగ్గాలనుకునే వారికి, ఫిట్‌నెస్ లక్ష్యాలను సాధించాలనుకునే వారికి, మరియు దైనందిన జీవితంలో మరింత ఆరోగ్యకరమైన ఆహారం కోరుకునే ప్రతి ఒక్కరికీ ఉత్తమమైన ఆహారం.



# ఖాళీ కడుపుతో అల్లం టీ తాగితే ఎంత ప్రమాదమో ?



ఖాళీ కడుపుతో అల్లం టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరంలో కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షిస్తుంది. అయితే అన్నిటికీ ఇది సరిపోదు. కొంతమందికి ఇది హానికరం కూడా కావచ్చు. కాబట్టి అల్లం టీ తాగే ముందు దాని గురించి పూర్తిగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. దానిని సరిగ్గా తీసుకోకపోతే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగితే, దాని దుష్ప్రభావాలు అనేక రకాలుగా ఉంటాయి.

**1. అమ్లత్వం:**ఖాళీ కడుపుతో అల్లం టీ తాగడం వల్ల పేగుల్లో ఎక్కువ గ్యాస్ , అసిడిటి సమస్యలు ఏర్పడవచ్చు. అల్లం సహజంగా జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాలున్నా, ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల రివర్స్ ఫలితాలు ఇవ్వవచ్చు. ఇది కడుపులో మంట కలిగించడం, పేగులలో అసౌకర్యం ఉండటం వంటి సమస్యలకు దారితీస్తుంది. ఈ సమస్యలు ఎక్కువగా గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారిలో కనిపిస్తాయి.

**2. అధిక మోతాదుతో తలనొప్పి** :అల్లం టీ ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల, ప్రత్యేకంగా ఖాళీ కడుపుతో, తలనొప్పి లేదా తీవ్రమైన తలనొప్పి కలిగించవచ్చు. అల్లంలో ఉన్న సహజ రసాయనాలు నాడీవ్యవస్థపై ప్రభావం చూపి తలనొప్పులను ప్రేరేపిస్తాయి.

**3. మందుల ప్రభావం తగ్గడం:**అల్లం టీ ఒకటిగా మందులతో తీసుకోవడం వల్ల, ముఖ్యంగా ఖాళీ కడుపుతో, మందుల ప్రభావాన్ని తగ్గించవచ్చు. ముఖ్యంగా రక్తం పలుచన చేసే మందులు బీపీ మందులు లేదా డయాబెటిస్ మందుల ప్రభావం తగ్గవచ్చు. అల్లం రక్తాన్ని పలచం చేసే లక్షణం కలిగి ఉండటంతో, ఖాళీ కడుపుతో తీసుకుంటే రక్తస్రావ సమస్యలు లేదా మరింత ఇతర సమస్యలు ఎదురుకావచ్చు.

**4. పేగు సమస్యలు:**అల్లం టీ తాగడం వల్ల పేగులో మంట లేదా వాపు వంటి సమస్యలు కూడా ఉత్పన్నం అవ్వవచ్చు. ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల అల్లం కడుపు గడ్డలు, కాలేయం, పేగులపై అధిక ఒత్తిడి కలిగిస్తుంది. దీని వల్ల మలబద్ధకం, డైరీయా లేదా ఇతర పేగు సంబంధిత సమస్యలు ఉత్పన్నం కావచ్చు.

**5. లోబీపీ:**అల్లం సహజంగా రక్తపోటు తగ్గించే గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో అల్లం టీ తాగితే రక్తపోటు గణనీయంగా పడిపోవచ్చు. ఇది ముఖ్యంగా అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారికి లేదా ఇప్పటికే లోబీపీ ఉన్నవారికి ప్రమాదకరం. దీనివల్ల అలసట, మెడ తిరగడం, ఆకస్మికంగా బలహీనత వంటి లక్షణాలు కనిపించవచ్చు.

**6. వాంతులు, వికారం:**ఖాళీ కడుపుతో అల్లం టీ తాగడం వల్ల కొందరికి వికారం లేదా వాంతులు కూడా కలగవచ్చు. అల్లంలో ఉన్న మసాలా రసాయనాలు పేగులు మరియు కడుపులో తేలికపాటి సమస్యలు రేకెత్తించవచ్చు. ఇది ముఖ్యంగా పేగు సంబంధిత సమస్యలు ఉన్నవారికి విపరీతమైన అసౌకర్యాలను కలిగిస్తుంది.

**7. చర్మ అలర్జీలు:**అల్లం టీ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల కొంతమందికి చర్మంపై అలర్జీలు లేదా దద్దుర్లు కూడా రావచ్చు. అల్లంలో ఉండే యాక్టివ్ పదార్థాలు శరీరంలో ఉన్న ఇమ్యూన్ వ్యవస్థపై ప్రభావం చూపి అలర్జిక్ రియాక్షన్లను పెంచుతాయి.

**8. గర్భిణీ స్త్రీలకు ప్రమాదం:**గర్భిణీ స్త్రీలు ఖాళీ కడుపుతో అల్లం టీ తాగడం ఆరోగ్యానికి హానికరం కావచ్చు. అల్లం గర్భస్రావం ప్రమాదాన్ని పెంచే లక్షణాలు కలిగి ఉంది. కాబట్టి గర్భిణీ స్త్రీలు అల్లం తీసుకోవడానికి ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

**9. కడుపు నొప్పులు** :అల్లం టీ ఖాళీ కడుపుతో తీసుకుంటే కడుపులో నొప్పులు, మలబద్ధకం, లేదా ఇతర అసౌకర్యాలను కలిగించే అవకాశం ఉంది. పేగుల్లో అసౌకర్యం మరియు గ్యాస్ సమస్యలు అధికంగా ఉన్నప్పుడు దీనిని తాగడం వల్ల మరింత సమస్యలు తలెత్తవచ్చు.

**10. ఆహారం తీసుకోకపోవడం** :అల్లం టీ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల కొందరికి ఆకలి తగ్గిపోవచ్చు. ఇది జీర్ణక్రియను ప్రభావితం చేసి, ఆహారం తీసుకోవాలనే ఆసక్తి లేకుండా చేయవచ్చు.

ఖాళీ కడుపుతో అల్లం టీ తాగడం కొన్ని సందర్భాల్లో ఆరోగ్యానికీ ప్రమాదకరంగా మారవచ్చు. అలాంటి సమయంలో అల్లం టీని నియమం ప్రకారం తాగడం, ముఖ్యంగా కడుపులో కొద్దిగా ఆహారం తీసుకున్న తరువాత మాత్రమే తీసుకోవడం మంచిది.

# మెంతికూర గొప్పతనం



మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు మాత్రమే కాదు మెంతికూర కూడా కీలక భూమిక పోషిస్తుంది. మన ఆహారంలో భాగంగా మెంతుకూరని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మెంతులు మన ఆరోగ్యానికి ఏ విధంగా అయితే దోహదం చేస్తాయో మెంతికూర కూడా అంతకు మించిన ప్రయోజనాలను కలిగిస్తుంది. ఇక మెంతికూరతో మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి ప్రస్తుతం తెలుసుకుందాం.

**మెంతికూరతోనూ ఆరోగ్య ప్రయోజనాలు** మెంతికూర యాంటీ డయాబెటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. మెంతికూరను ఆహారంలో భాగంగా చేసుకుంటే డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. మెంతి ఆకుల్లో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన పోషకాలని ఇచ్చి మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇక మెంతి గింజలు వాటి ఆకులను అనేక అనారోగ్య సమస్యలకు మందులుగా ఉపయోగించవచ్చని పరిశోధనలలో వెల్లడైంది.

**మెంతికూరతో చెడు కొలెస్ట్రాల్ కు చెక్** మెంతి ఆకులను ఉపయోగించడం టైప్ వన్, టైప్ టు డయాబెటిస్ తో సంబంధం ఉన్న లక్షణాలను తగ్గించడంలో కీలకంగా పనిచేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి మెంతి మన శరీరాన్ని కాపాడుతుంది. మెంతికూర మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ని కూడా తగ్గిస్తుంది. దీనిలో ఉండే యాంటీ వైరల్ లక్షణాలు అనేక నొప్పులు, వాపులకు బాగా పనిచేస్తాయి.

**లైంగిక సామర్థ్యాన్ని పెంచే మెంతికూర** మెంతికూర లైంగిక సమర్థతను కూడా గణనీయంగా మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, పేగు సంబంధిత ఆరోగ్య సమస్యలు, మూత్రపిండాల వ్యాధి, కాలిన గాయాలు, వంధ్యత్వం ఇతర అనారోగ్య సమస్యలకు చికిత్స చేయడంలో మెంతికూర బాగా పనిచేస్తుంది. ప్రతిరోజు మన ఆహారంలో మెంతులను లేదా మెంతికూరను భాగంగా చేసుకుంటే మేలు జరుగుతుంది.

**బీపీ, గుండె పోటు నియంత్రించే మెంతికూర**మెంతికూరలో ఉండే పోషకాలు గుండెకు మేలు చేస్తాయి. మెంతికూరలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంతోపాటు, కంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మెంతికూరలో విటమిన్ కే అధిక పరిమాణంలో ఉండడం వల్ల దీనిని క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. మెంతికూర తినడం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి.

**జుట్టు, చర్మ ఆరోగ్యానికి మెంతికూర** మెంతికూరతో రక్తం శుద్ధి చేయబడుతుంది. మన జుట్టును, చర్మ ఆరోగ్యాన్ని మెంతికూర సురక్షితంగా ఉంచుతుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్న మెంతుకూరను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. అయితే అతిగా తినడం అనర్థాలకు దారితీస్తుంది. ఈ విషయాన్ని గుర్తుంచుకొని మెంతికూరను తినే విషయంలో తగిన మోతాదులోనే తీసుకోవడం మంచిది.

# ఉల్లిపాయలు ఎక్కువగా తింటే



ఉల్లిపాయలను భారతీయ వంటల్లో విరివిగా ఉపయోగిస్తారు. ఇవి కేవలం వంటకాలకు రుచిని మరియు సువాసనను మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఉల్లి పాయలను సాధారణంగా ముడి రూపంలో లేదా వండిన రూపంలో తీసుకుంటారు. ముఖ్యంగా కూరలు, సాంబార్లు, పులావులు, బిర్యానీలు, చట్నీలు వంటి వాటిల్లో ఉపయోగిస్తారు. ఉల్లిపాయలు ఆరోగ్యానికి పలు ప్రయోజనాలు అందించినప్పటికీ, ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. అజీర్ణం, రక్తపోటు, షుగర్ లెవల్స్ పెరగడం వచ్చే సమస్యలు తలెత్తవచ్చు.

**1.జీర్ణ సమస్యలు:** ఉల్లిపాయల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల అధికంగా తీసుకుంటే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎసిడిటీ సమస్య ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

**2. దుర్వాసన:**ఉల్లిపాయల్లో సల్ఫర్ సాంద్రత అధికంగా ఉండటం వల్ల శరీరంలోకి దీన్ని ఎక్కువగా తీసుకుంటే నోటి దుర్వాసన సమస్య ఏర్పడుతుంది. శరీరంలోని రసాయనాలు విడుదల కావడం వల్ల చెమట ద్వారా కూడా అసహ్యమైన వాసన వచ్చే అవకాశం ఉంది.

**3. అలెర్జీ సమస్యలు:**కొంతమందికి ఉల్లిపాయలకు అలెర్జీ ఉండవచ్చు. ఎక్కువగా ఉల్లిపాయలు తీసుకోవడం వల్ల చర్మంపై ర్యాషెస్, గుంద్రటి దద్దుర్లు, కళ్లల్లో దురద, నీళ్లు కారడం వంటి సమస్యలు తలెత్తవచ్చు.

**4. రక్తపోటం:** ఉల్లిపాయలు రక్తనాళాలలో రక్తం పలుచగా మారేలా చేయవచ్చు. రక్తపోటు, రక్త స్రావం సమస్యలున్నవారు ఉల్లిపాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తస్రావం ముదురవచ్చు.

***5. పేగుల్లో సమస్యలు:***ఉల్లిపాయలలో ఫ్రుక్టాన్స్ అనే పదార్థం ఉండటం వల్ల అది కడుపులో జీర్ణక్రియ సమస్యలను కలిగించవచ్చు. ఎక్కువగా తింటే కడుపులో వాయువు, పిండి మరియు పేగుల్లో సమస్యలు తలెత్తుతాయి.

**6. లో బ్లడ్ షుగర్:**ఉల్లిపాయలు బ్లడ్ షుగర్ స్థాయిలను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. షుగర్ స్థాయిలు తక్కువగా ఉన్నవారు ఎక్కువగా ఉల్లిపాయలు తీసుకుంటే హైపోగ్లైసీమియా సమస్య తలెత్తవచ్చు.

**7. రక్తపోటు ప్రభావం:**ఉల్లిపాయలు రక్తపోటును తగ్గించే లక్షణాలు కలిగి ఉంటాయి. దీని వలన బీపీ మందులు తీసుకుంటున్నవారు ఉల్లిపాయలు అధికంగా తీసుకుంటే రక్తపోటు మరీ తక్కువగా పడే ప్రమాదం ఉంది.

**8.కడుపు ఉబ్బరం:**ఎక్కువ ఉలి పాయలు తీసుకోవడం వల్ల కడుపులో వాయువు పేరుకుపోవడం లేదా కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇది పేగుల్లో సమస్యలు కలిగిస్తుంది.

**9. జీర్ణక్రియ సమస్యలు:**కొన్ని మంది చాలా సెన్సిటివ్‌గా ఉండి, ఉల్లిపాయలు ఎక్కువగా తీసుకుంటే జీర్ణక్రియ సమస్యలు, డయేరియా వంటి లక్షణాలను ఎదుర్కొంటారు.

ఉల్లిపాయలు అధికంగా తినకూడదు, కానీ తగిన మోతాదులో తీసుకోవడం ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఏదైనా ఆహారాన్ని సరిగా నియంత్రణలో ఉంచుకుని తీసుకోవడమే మంచిదని గుర్తుంచుకోవాలి.ఒక సాధారణ ఆరోగ్యవంతుడు రోజుకు 1-2 ఉల్లిపాయలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నవారు ఉల్లిపాయలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# ఐటిడి ఏ ప్రత్యేక గ్రీవెన్సుకు 70 అర్జీలు



**పాడేరు:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో నిర్వహించని ప్రత్యేక గ్రీవెన్సుకు 70 ఫిర్యాదులు అందాయి. గిరిజన సంక్షేమ (విద్య) విభాగంలో ఉద్యోగుల అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ సోమవారం వివిద మండలాల నుండి వచ్చిన ఉద్యోగుల నుండి వినతులు స్వీకరించారు. గిరిజన సంక్షేమ ఉద్యోగుల పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, పెండింగ్ జీతాలు, సర్వీసు రెగ్యులరైజేషన్ ,డిప్యూటేషన్లు, బదిలీలపై ఎక్కువగా ఫిర్యాదులు సమర్పించారు. ఈ సందర్భంగా ఐటిడి ఏ పి. ఓ మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్సు నిర్వహించి గిరిజన సంక్షేమ (విద్య) ఉద్యోగుల సమస్యలను తమ పరిధిలో ఉన్న మేరకు పరిష్కరిస్తా నన్నారు. అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు ఎల్.రజని, సహాయ గిరిజన సంక్షేమాధికారులు క్రాంతి కుమార్, వెంకట రమణ, మల్లిఖార్జున రావు, పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు కంఫర్ట్ హెూమ్స్ వితరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల విజయవాడలో వరదలు సృష్టించిన బీభత్సానికి కుదేలైన ఆ ప్రాంత వాసులకు చేతనైన సాయం అందించేందుకు జివిఎంసి 95వ వార్డు పరిధి పురుషోత్తపురంలోని కంఫర్ట్ హెూమ్స్ నివాసితులు నడుం కట్టారు. అసోసియేషన్ పిలుపుమేరకు స్పందించిన నివాసితులు అందచేసిన పైకం

రూ. 50 వేల రూపాయలు చెక్ రూపంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుజాతనగర్ శాఖ మేనేజర్ సూర్యనారాయణ ద్వారా నేడు సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు

వి రామకృష్ణ, కార్యదర్శి ఎం సత్యనారాయణ, దేవాలయ కమిటీ కార్యదర్శి తాడిమేటి మాధవ్, కోశాధికారి ఆలమూరి కేశవరావు పాల్గొన్నారు.

# అరుణాచలం గిరి ప్రదక్షణ భక్తులకు అన్నదానం నిర్వహించిన వివేకానంద సంస్థ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అరుణాచలం తిరుమన్నాలై గిరి ప్రదక్షణ భక్తులకు దారిలో శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు అన్నదానం నిర్వహించారు. ప్రతి ఏటా వివేకానంద సంస్థ వారు సంస్థ ఆశ్రమ వాసులతో, సంస్థ సభ్యులతో ఆధ్యాత్మిక యాత్రలు నిర్వహిస్తుంటారు. ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఈ మహా నారాయణ సేవలను కూడా నిర్వహిస్తుంటారు.

ఈ అన్నదాన కార్యక్రమానికి సహాయం అందించినవారు వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. C.M.A. జహీర్ అహ్మద్, చల్మాజీ ఇన్ఫ్రా ప్రాజెక్టు చైర్మన్ మట్టపల్లి. హనుమంతరావు, యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవకు సంస్థ అధ్యక్షులు అప్పారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సంస్థ సభ్యులు Ch. మసేన్, P. ఈశ్వరరావు, S. శ్రీరామ్, D. వీర్రాజు B. సత్తిబాబు పాల్గొన్నారు.

# నేడు పరవాడలో భారీ అన్న సమారాధన



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడలో యంగ్ మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపబడుతున్న శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల మహెూత్సవ సందర్భంగా సంత బయల అమ్మవారి ఆలయం వద్ద బుధవారం మధ్యాహ్నం 12 గంటలు నుండి భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. భక్తులు, భవానీలు, ప్రజలు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని అసోసియేషన్ సభ్యులు కోరుచున్నారు.

# మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్ 2024 కోసం ఆంధ్రప్రదేశ్ అంతటా యాప్ డౌన్‌లోడ్‌లలో 135% పెరుగుదలను చూసింది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశం యొక్క ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్ మీషో, సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 6, 2024 వరకు జరిగిన దాని ప్రధాన 'మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్ 2024' సందర్భంగా అద్భుతమైన పండుగ విక్రయాలను చూసింది. కంపెనీ డిమాండ్‌లో అద్భుతమైన పెరుగుదలను సాధించింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మొత్తం ఆర్డర్లు 40% పైగా పెరిగాయి. ఇంకా, విక్రయ కాలంలో, ప్లాట్‌ఫారమ్ ఎంగేజ్‌మెంట్‌లో చెప్పుకోదగ్గ స్పైక్‌ను చూసింది, 3 కోట్ల యాప్ డౌన్‌లోడ్‌లను సాధించింది.

తమ పండుగ షాపింగ్‌లో ఉత్తమమైన డీల్‌లను పొందేందుకు సేల్ సమయంలో మీషోకి విపరీతమైన సంఖ్యలో వినియోగదారులు తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే, యాప్ డౌన్‌లోడ్‌లు గత సంవత్సరం నుండి 135% కంటే ఎక్కువ పెరిగాయి, ఈ ప్రాంతంలో



మీషో యొక్క విస్తృత ఆకర్షణను ప్రదర్శిస్తుంది. బ్లూటూత్ హెడ్‌ఫోన్‌లు & ఇయర్‌ఫోన్‌లు, చీరలు, స్మార్ట్ వాచీలు, మంగళసూత్రాలు, ఎక్స్‌టెన్షన్ బోర్డ్‌లు, డయాస్ & లాంతర్లు మరియు కాటన్ బెడ్‌షీట్‌లు ఆంధ్రప్రదేశ్‌లో దుకాణదారులు ఇష్టపడే అగ్ర ఉత్పత్తులు. అదనంగా, ఈ సంవత్సరం, ఆంధ్ర ప్రదేశ్ యొక్క శక్తివంతమైన వ్యవస్థాపక స్ఫూర్తిని మరియు ఇ-కామర్స్ ల్యాండ్‌స్కేప్‌లో విస్తరిస్తున్న అవకాశాలను ప్రతిబింబిస్తూ, రాష్ట్రం నుండి ఆన్‌బోర్డ్‌లో ఉన్న విక్రేతలలో 110% పెరుగుదల ఉంది.

భారత్‌లో ఇ-కామర్స్ కోసం డిమాండ్‌ను అన్‌లాక్ చేయడం ద్వారా, మీషో అధిక జనాభాకు ఆన్‌లైన్ షాపింగ్ అందుబాటులోకి మరియు సరసమైనదిగా చేస్తోంది. ప్లాట్‌ఫారమ్ ఆకట్టుకునే 145 కోట్ల కస్టమర్ సందర్శనలను సాధించింది, దీ45% మంది దుకాణదారులు టైర్ 4 నగరాలకు చెందినవారు, తక్కువ సేవలందించని ప్రాంతాల ఇ-కామర్స్ సామర్థ్యాన్ని పొందడంలో మీషో సాధించిన విజయాన్ని నొక్కి చెప్పారు. విక్రయ సమయంలో, కంపెనీ రణఘాట్ (పశ్చిమ బెంగాల్), నెయ్యట్టింకర (కేరళ), భదోహి (ఉత్తరప్రదేశ్), సంగారెడ్డి (తెలంగాణ), శివసాగర్ (అస్సాం), జయనగర్ (బీహార్), మరియు నౌగర్ (ఉత్తరాఖండ్) వంటి మారుమూల ప్రాంతాల్లోని వినియోగదారులను చేరుకుంది.

# ఎమ్మెల్యే గంటాకు అమ్మవారి సారె ప్రసాదాన్ని అందజేసిన ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు అశోక్ కుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం, ఏడవ వార్డు,మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి సారె ప్రసాదాన్ని మంగళవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు అశోక్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రి మహెూత్సవాలు జరుగుతున్న తీరును ఎమ్మెల్యే గంటా అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి శోభాయాత్రను అత్యంత వైభవోపేతంగానిర్వహించేటట్టు ఆలయ నిర్వాహకులు అశోక్ కుమార్ ఎమ్మెల్యే గంటాకు వివరించారు.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రతి ఏటా అత్యంత వైభవంగా దసరా మహెూత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యేకు తెలిపారు.

# శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న జీవీఎంసీ జోన్-2 కమిషనర్ సింహాచలం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహెూత్సవములను పురస్కరించుకొని మంగళవారం ఉదయం శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో కొలువుతీరిన అమ్మవారిని జీవీఎంసీ,జోన్- 2 కమిషనర్ సింహాచలం దర్శించుకున్నారు.ఆయనకు ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేసి శాలువతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు,బంగారు లక్ష్మీ ధర్మకర్త మండల సభ్యులు,బంగారు ప్రకాశ్ తెంటు మాధవి, బంగారు అశోక్ కుమార్, బంగారు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# పండగ కు జీతాలు ఇప్పించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్,సెక్యూరిటీ,పెస్ట్ కంట్రోల్, కార్మికులకు బకాయి పడ్డ జీతాలు దసరా పండగ లోగా యివ్వాలని డి సి హెచ్ శ్రీనివాస్ కు కార్మికులు విన్నపం చేశారు.

మంగళవారం నాటికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్.

(ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి 48వ రోజుచేస్తున్న నిరసనలనుద్దేశించి సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులకు బకాయి పడ్డ జీతాలు చెల్లించాలన్నారు. ఒక్కనెలఇంటిఅద్దె,కిరణా,అప్పులకు వడ్డీలు,పిల్లలు స్కూల్ ఫీజులు కట్టకపోతే సంబంధించిన యాజమాన్యాలు మాపై ఒత్తిడి చేస్తున్నారని, అలాంటిది మూడు నెలలు జీతాలు బకాయిలు ఉంటే ఏం తిని బతకాలని, దసరా పండగ కూడా కుటుంబం తో ఆకలి తో గడపాలని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం డి సి హెచ్ కు బకాయి జీతాలు ఇప్పించాలని కోరగా స్పందించిన డీసి హెచ్ శ్రీనివాస్ సంబందించిన కాంట్రాక్టర్లు కు ఫోన్ లో సంప్రదించి 10వతేది లోగా బకాయిజీతాలు చెల్లించాలని ఆదేశించిగా కాంట్రాక్టర్లు ఒక్క నెల జీతం చెల్లిస్తామని హామీ యిచ్చారు.దీనికి కార్మికులు డి సి హెచ్ కు కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమం లో ఎస్. సంతోష్, నూకరాజు, పోలరావు, సుధీర్, నారాయణ,అడవి రాజు,బి ఎల్ రాజు, జగన్నాధరావు దేవి,వరలక్ష్మి, పాల్గొన్నారు.

# కాకరి మోక్షితను బాలల సదనంలో చేర్పించిన పి. ఓ

**పాడేరు:** హుకుంపేట మండలం దొంతురాయి గ్రామానికి చెందిన కాకరి ప్రమీల కుమార్తె మైనర్ బాలిక మోక్షిత దేవి (9) ని రాజమండ్రి తరలించి ఇంటిలో పనులు చేయిస్తున్న శెట్టి మనోహర్పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ పేర్కొన్నారు. గిరిజన బాలికలను అక్రమంగా తరలించి పనులు చేయిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆయన సోమవారం ఆదేశించారు. ఐసిడి ఎస్ పి.డి. ఎస్. సూర్యలక్ష్మి అందించిన వివరాల మేరకు మోక్షిత దేవి దొంతురాయి గ్రామం ప్రాధమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతోందని రెండు నెలల క్రితం మనోహర్ బాలికలను వెంట తీసుకుని వెళ్లి రాజమండ్రి లోని తన ఇంట్లో చాకిరీ చేయించడంతో బాలిక తప్పించుకుని గోదావరి వంతెనపై నడిచి వెళ్లడం గమనించిన ఒక వ్యక్తి తీసుకుని వెళ్లి రాజమండ్రిలో పోలీసులకు అప్పగించారని అన్నారు. రాజమండ్రి పోలీసులు అందించిన సమాచారం మేరకు రంపచోడవరం సిడిపి ఓ సంధ్యారాణి, అడ్డతీగల సిడిపిఓ సుధ రాజమండ్రి పంపించామని అన్నారు. సిడిపి ఓలు బాలికలను తీసుకుని వచ్చి పాడేరు ఐసిడి ఎస్ పి.డి. సూర్యలక్ష్మికి శనివారం అప్పగించారు. సోమవారం బాలికలను ఐసిడి ఎస్ అధికారులను ఐటిడి ఏ కు పిలిపించి ప్రాజెక్టు అధికారి బాలికతో మాట్లాడి రాజమండ్రి ఎందుకు వెళ్లావు, ఎలా వెళ్లావు, ఎలా తప్పించుకుని బయట పడ్డావని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇంటికి వెళతావా అని బాలికను ప్రశ్నించారు. ఇంటికి వెళ్లడానికి నిరాకరించడంతో బాలల సదనంలో చేర్పించాలని ఐసిడి ఎస్ అధికారులను ఆదేశించారు. వెంటనే బాలికకు కొత్తబట్టలు కొని ఇచ్చి ఐసిడిఎస్ అధికారుల బాలల సదనంలో చేర్పించి విద్యను అందించాలని ఆదేశించారు. స్థానిక సి. ఐ. తో ఫోన్లో మాట్లాడి బాల కార్మిక చట్టం కింద కేసు నమోదు చేసి నిందుతులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ పట్నం వైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులతో మాట్లాడి బాలికను బాలల సదనం లో చేర్పించడానికి అనుమతులు జారీ చేయాలని కోరారు. రెండు నెలలుగా బాలిక పాఠశాలకు గైరుహాజరైనా పట్టించుకోని దొంతురాయి



ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డి.ఇ.ఓ బ్రహ్మాజీని ఆదేశించారు. రెండు రోజులు విద్యార్థులు పాఠశాలలకు రాకపోతే వెంటనే సమాచారం తెలుకుని ఉన్నాతాధికారులకు తెలియజేయాలని ప్రాధమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సర్క్యులర్ జారీ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు బ్రహ్మాజీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# సత్సంగం

మనిషి తనకు మానవజన్మ ప్రసాదించిన భగవంతుడికి అనేక విధాలుగా పూజలు చేస్తుంటాడు.

పూజా సమయంలో యథాశక్తి తనకు ఉన్నంతలో పత్రమో,పుష్పమో,ఫలమో, జలమో సమర్పించుకుంటూ ఉంటాడు.

ఈ విధంగా సమర్పించడం కృతజ్ఞతా సూచకం అయితే కావచ్చునేమోగానీ, అసలు మనిషి భగవంతుడికి సమర్పించగల శక్తిమంతుడేనా..?

ఇలా ఆలోచిస్తే, ఎంతమాత్రం కాదని చెప్పవచ్చు.

భగవంతుడిదే ఈ యావత్‌సృష్టి. అలాంటివాడికి భక్తుడు ఇచ్చే కానుకలు అత్యల్పమైనవే.

కానీ ఏదో ఒకటి సమర్పించకపోతే భక్తుడి మనసు వూరుకోదు.

పూర్వం ఒక యోగి భగవంతుణ్ని అర్చించడానికి సిద్ధమయ్యాడు.

అప్పుడు అతడిలో వివేకం ఉదయించింది.

పూజలో ఒక్కొక్క ఉపచారాన్నీ చేస్తూ భగవంతుడితో ఇలా విన్నవించుకున్నాడు..

'పరమేశ్వరా!

నీవు బ్రహ్మాండమంతా నిండిఉన్నావు. కనుక నిన్ను ఎలా ఆవాహన చేయాలి...?

అన్నింటికీ ఆధారమై నీవు ఉండగా నీకు ఆసనం ఎక్కడ వేయాలి...?

నిరంతరం స్వచ్ఛంగా ఉండే నీకు కాళ్లు కడుక్కోవడానికి నీళ్లెందుకు...?

పరిశుద్ధుడవైన నీకు ఆచమనం అవసరమా..?

నిత్య నిర్మలుడవైన నీకు స్నానం ఎలా చేయించాలి..?

ప్రపంచమంతా నీలోనే ఉండగా నీకు వస్త్రం ఎలా ధరింపజేయాలి..?

గోత్ర వర్ణాలకు అతీతుడవైన నీకు యజ్ఞోపవీతం అవసరమా..?

ఏ లేపనాలూ అవసరం లేని నీకు గంధం ఎలా పూయాలి...?

నిత్య పరిమళుడవైన నీకు పూలు పెట్టడం ఎందుకు..?

మహిమతోనే వెలిగిపోయే నీకు ఆభరణాలు తొడగాలా...?

నిరంజనుడవైన నీకు ధూపం వేయడం సరి అయినదేనా...?

జగత్తుకే సాక్షిగా నిలిచిన నీకు దీపం అవసరమా..?

నిజమైన ఆనందంతో నిలిచే నీకు నైవేద్యం ఎందుకు..?

విశ్వానికే ఆనందాన్ని అందించే నీకు తాంబూలాన్ని అర్పించి సంతృప్తిపరచగలనా...?

అంతమే లేకుండా అంతటా వ్యాపించిన నీకు ప్రదక్షిణం ఎలా చేయాలి..?

అద్వయుడవైన నీకు నమస్కారం ఎలా చేయాలి..?

వేదాలే నిన్ను స్తుతించడానికి శక్తి చాలనివి అవుతుంటే నేను నిన్ను ఎలా స్తుతించాలి..?'

ఈ పలుకుల్లో నిజం లేకపోలేదు.

భగవంతుడి ముందు ఎంతటి మానవోత్తముడైనా అత్యల్పుడే.

వీడి శక్తి భగవంతుడి ముందు పరిగణనలోకి రానే రాదు.

అయినా భగవంతుడు మనిషి చేసే పూజలను స్వీకరిస్తున్నాడంటే ఆయన అపార కారుణ్యం వర్ణించలేనిది.

నిజంగా భగవంతుడు మనిషి నుంచి కోరేవి సంపదలు కావు.వస్తువులు అంతకన్నా కావు.

ఆయన మనిషి నుంచి హృదయార్పణను కోరతాడు. భక్తితో స్మరిస్తే చాలునంటాడు.

కానీ మనిషి మనసు చంచలం. చపలం. స్థిరంగా ఒకచోట ఉండదు. లౌకిక లంపటాల వల్ల భగవంతుడిపై లగ్నం కాదు.

అందుకే... శంకరభగవత్పాదులు.

'ఓ పరమేశ్వరా!

నా మనసు ఒక కోతి వంటిది.

అది ఎప్పుడూ సంసారవాంఛ అనే అడవిలో తిరుగుతూ ఉంటుంది.

భార్యాపుత్రుల ప్రేమ అనే చెట్టుకొమ్మను పట్టుకొని వేలాడుతూ ఉంటుంది.

క్షణం తీరిక లేకుండా అటూ ఇటూ పరుగులు తీస్తుంటుంది.

అందువల్ల నా మనసు అనే కోతిని నీకు అర్పిస్తున్నాను.

దాన్ని తాడుతో గట్టిగా కట్టి నీ అధీనంలో ఉంచుకో' అని ప్రార్థిస్తారు.

సామాన్య భక్తులను తరింపజేయడానికి ఆయన చేసిన విన్నపం ఇది.

'ఓ పరమేశ్వరా!

బంగారుకొండ మేరుపర్వతమే నీ చేతిలో ఉంది. అపార ధనవంతుడైన కుబేరుడు నీ పాదదాసుడై ఉన్నాడు.

కల్పవృక్షం, కామధేనువు, చింతామణి నీ ఇంటిలోనే ఉన్నాయి.

షోడశ కళలను కురిపించే చంద్రుడు అమృతాన్ని వర్షిస్తూ నీ తలపైనే ఉన్నాడు.

సమస్త మంగళాలనూ కలిగించే పార్వతీదేవి సర్వమంగళయై నీ పక్కనే ఉంది.

కనుక నీకు నేనేమీ ఇవ్వలేను.నా దగ్గర ఉన్నది ఒక్క 'మనసే.'

అది నీకు సమర్పిస్తున్నాను!'

అని హృదయాన్ని అర్పిస్తే భగవంతుడు ఎంతో ఇష్టపడతాడు.

అచంచల విశ్వాసం, అకుంఠిత భక్తి, అన్నింటినీ నివేదించగల మనసు ఉంటే చాలు.

భగవంతుడు ఏ రూపంలో ఉన్నా పూజల్ని అందుకుంటాడు.

అట్టహాసాలు, ఆర్భాటాలు నిజమైన పూజలు కావు.

హృదయార్పణమే పూజ.

నిశ్చల ధ్యానమే భక్తి. అంతేకానీ లోకమంతా చూడాలని చేసే నటనలు పూజలు కావు.

## జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం.. 50మంది సీనియర్ వైద్యుల రాజీనామా

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతు ప్రకటించారు. మంగళవారం ఉదయం 15 మంది సీనియర్ వైద్యులు జూడాల నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించగా.. తాజాగా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వీరంతా రాజీనామా పత్రంపై సంతకాలు చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈ క్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని పేర్కొంటూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది.

## భౌతికశాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి

భౌతికశాస్త్రంలో విశేష కృషి చేసినందుకు ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ బహుమతి లభించింది. జాన్ జె.హెూప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లు ఈ పురస్కారం అందుకోనున్నారు. ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌లతో మెషిన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు గానూ ఈ అత్యున్నత పురస్కారం వరించింది. స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా



ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ పురస్కారాలను ప్రకటించింది.

గతేడాది (2023) భౌతికశాస్త్రంలో ఈ పురస్కారం ముగ్గురిని వరించింది. పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల కదలికలను శోధించిన ఫ్రాన్స్ శాస్త్రవేత్త పియర్ అగోస్తి, హంగేరియన్ సంతతి వ్యక్తి ఫెరెంక్ క్రౌజ్, ఫ్రాన్స్-స్వీడన్ శాస్త్రవేత్త యాన్ ఎల్ హ్యులియర్‌లు ఆ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901 నుంచి ఇప్పటివరకు 117సార్లు భౌతికశాస్త్రంలో నోబెల్ ప్రకటించారు.

వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా.. నేడు భౌతికశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడించారు. బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10లక్షల డాలర్లు) నగదు అందుతుంది. డిసెంబర్ 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

## కర్నూల్ జిల్లాలో ఆత్మకూరు సహకార బ్యాంకులో భారీగా మోసం

బ్యాంక్‌లో డబ్బులు దాచుకోవాలని అనుకుంటున్నారా.. అయితే మీరు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ఎందుకంటే మనలో చాలా మంది డబ్బులను బ్యాంక్‌లో దాచుకుంటే చాలా సేఫ్ అని అనుకుంటారు. కానీ ఈ విషయం తెలిస్తే.. వామ్మో అనుకోవాల్సిందే.

బ్యాంకుల్లో కూడా మోసాలు జరుగుతాయి. బ్యాంక్ ఉద్యోగులే రూ.లక్షలకు లక్షలు స్వాహా చేస్తున్నారు. దీంతో బ్యాంక్ కస్టమర్లలో కూడా భయం నెలకొనే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును బ్యాంక్‌లో పొదుపు చేసుకుంటూ ఉంటారు.

కర్నూల్ జిల్లాలో ఆత్మకూరు సహకార బ్యాంకులో భారీగా మోసం జరిగింది. ఏకంగా రూ.80 లక్షల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దీనిపై విచారణ కూడా పూర్తి అయ్యింది. మొత్తం రూ.78 లక్షలకు పైగా మేర నిధులు మాయం అయినట్లు అధికారులు తేల్చేశారు.

అధికారి, సిబ్బంది.. బ్యాంకు నమ్మకాన్ని వమ్ము చేశారని, ఫోర్జరీ, కుట్రపూరితంగా వ్యవహరించడం, మోసం వంటి వాటికి సంబంధించి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## అత్త చెవి కొరికేసిన కోడలు

తుళ్లూరుం: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ కోడలు అత్త చెవిని అతి దారుణంగా కొరికేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన మేరకు గుంటూరు జిల్లా తుళ్లూరులో నివసిస్తున్న కంభంపాటి శేషగిరి, పావని(30) దంపతులకు ఇద్దరు కుమారులు. కొన్ని రోజులుగా కోడలు పావనికి అత్త నాగమణి(55)కి కుటుంబ కలహాల కారణంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి గొడవ జరిగింది. ఆ సమయంలో కోడలు.. అత్త చెవిని కొరికేయడంతో ఆ మొత్తం భాగం ఊడిపోయింది. అనంతరం తెగిన చెవిని, నాగమణిని స్థానికులు తుళ్లూరు పీహెచ్‌సీకి, అక్కడి నుంచి గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ఆలస్యం కావడంతో తెగిన చెవి అతుక్కోవడం కష్టమని వైద్యులు చెప్పినట్లు బాధితురాలి కుటుంబ సభ్యులు వాపోయారు. బాధితులు ఇచ్చే ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటిలో మరో వివాదం..




వేలాది మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థ అది. సాక్షాత్తు ఆ చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి కొలువునున్న పుణ్యక్షేత్రంలో ఉన్న సంస్థ కూడా అది. అదే రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, బాసర ట్రిపుల్ ఐటి. నిర్మల్ జిల్లా బాసరలో ఉన్న ఈ ట్రిపుల్ ఐటిలో సాంకేతిక విద్యలో అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులను అందిస్తున్నారు. కాగా ఈ ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థ తరచూ వివాదాలతో వార్తల్లోకెక్కుతోంది.

ఇప్పటికే విద్యార్థుల ఆత్మహత్యలు, ఆందోళనలతో అట్టుడికిపోయిన ట్రిపుల్ ఐటిలో కొద్ది రోజుల క్రితం విద్యార్థులు తమ డిమాండ్ల సాధన కోసం మరోసారి ఆందోళన చేపట్టారు. దీంతో రంగప్రవేశం చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ ట్రిపుల్ ఐటి అధికారులతో సమావేశమై పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. రెండు రోజుల క్రితం ఎస్సీ, ఎస్టీ కమిషన్ కూడా ట్రిపుల్ ఐటిని సందర్శించింది. కమిషన్ చైర్మన్ తో పాటు పలువురు సభ్యులు విద్యార్థులతో సమావేశమై వారి నుండి అభిప్రాయాలను సేకరించారు.

తాజాగా ట్రిపుల్ ఐటిలో మరో వివాదం చెలరేగి కలకలం రేపింది. ఇంచార్జి వైస్ ఛాన్సలర్ పై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ ఓయూ జేఏసీ పేరిట కరపత్రాన్ని విడుదల చేశారు. బాసర ట్రిపుల్ ఐటి ఇంచార్జి వైస్ ఛాన్సలర్ అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కరపత్రాలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడం ప్రస్తుతం జిల్లాలో ప్రధాన చర్చనీయాంశమైంది. ట్రిపుల్ ఐటిలో అవినీతి అక్రమాలతో పాటు వీసీపై వ్యక్తిగత ఆరోపణలు కూడా ఆ కరపత్రంలో ప్రచురించారు. ఇది కాకుండా బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జి వీసీ వెంకటరమణ అక్రమాలు, ఉద్యోగుల వేధింపుల మీద ఏసీబీ లేదా విజిలెన్స్ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఓయూ విద్యార్థి జేఏసీ నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం కూడా అందజేశారు.

ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ -2 గా, బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జి వీసీగా నియమితులై జోడు పదవుల్లో ఉంటూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని అందులో పేర్కొన్నారు. తక్షణమే ఇంచార్జి వీసీ పదవీ నుండి తొలగించి విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఆ వినతి పత్రంలో విద్యార్థి నాయకులు కోరారు. మరోవైపు ట్రిపుల్ ఐటి చీఫ్ వార్డెన్ శ్రీధర్ పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ ఆర్.జి.యు.కె.టి అధ్యాపక సంఘాలు ఏఓ రణధీర్ సాగికి వినతి పత్రాలను అందించారు. విశ్వవిద్యాలయ స్థాపన నుండి నిబద్ధతతో పనిచేస్తున్న అధ్యాపకులపై నిరాధారమైన, అవాస్తవమైన, అభియోగాలు, ఆరోపణలు రావడం అధ్యాపకుల ప్రతిష్టను దిగజార్చడమే అని వారు పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ఈ ఉదంతంపై వీసీ నోరు మెదకపోవడం కూడా విశేషంగా చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ వరుస వివాదాలతో ట్రిపుల్ ఐటి ప్రతిష్ట మసకబారే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకొని బాసర ట్రిపుల్ ఐటి ప్రతిష్టను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## విజయవాడ న్యాయవాదుల బస్సుకు ప్రమాదం

### ఒకరి మృతి, 11 మందికి గాయాలు

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో విజయవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదుల బస్సుకు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, 11 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

విజయవాడ నుంచి బార్ అసోసియేషన్ న్యాయవాదులు రెండు బస్సుల్లో అజ్‌మేర్ విహారయాత్రకు వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆగి ఉన్న ట్రక్కును న్యాయవాదుల బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న అక్కడికక్కడే మృతిచెందారు. రాజేంద్రప్రసాద్ సహా 11 మందికి గాయాలయ్యాయి. వీరిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ప్రమాదంలో న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ భార్య జ్యోత్స్న మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థినులను చైతన్యపరిచే కార్యక్రమాలను జ్యోత్స్న నిర్వహించారని కొనియాడారు. బస్సు ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మతో చంద్రబాబు మాట్లాడారు. బాధితులకు సాయం అందించాలని కోరారు.

## భీమిలీ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె.సంగీత్ మధుర్



విశాఖపట్టణం, : భీమిలీ రెవిన్యూ డివిజనల్ అధికారిగా కె.సంగీత్ మధుర్ సోమవారం ఉదయం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను సాయంత్రం తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా ట్రైనీ డిప్యూటీ కాలెక్టర్ గా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జిల్లాకు వచ్చారు. ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆర్డీఓ కే సంగీత్ మధుర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్ఆర్ఇజిఎస్ పనులు వేగవంతం చేయండి

### అక్టోబర్ 14 నుండి పల్లె పండుగ

**పాడేరు:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అక్టోబర్ 14 నుంచి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనుల ప్రగతిని సమీక్షించిన కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్ట్ 23వ తేదీ ఒకేరోజు జిల్లాలోని అన్ని పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లో తీర్మానం చేసిన పనులను ప్రారంభించేందుకు, పల్లె పండుగ పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభం కానుందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా మొదలుపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు గాను రూ.275 కోట్లు వేజ్ కంపోనేంట్ కింద, మరో రూ. 185 కోట్లు మెటీరియల్ కంపోనేంట్ కింద ప్రతిపాదించడం జరిగిందన్నారు. అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వేజేస్ సర్దుబాటు చేయడం జరిగిందని, పెండింగ్ ఉన్న మరో రూ.7.65 కోట్లు త్వరలోనే విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆగస్ట్ 23వ తేదీన పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆమోదించిన పనులు ప్రారంభించాలని సూచించారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామసభల్లో తీసుకున్న అర్జీలు పరిష్కారం, తీర్మానాల అమలు చేయాలన్నారు. పల్లె పండుగలో భాగంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాలు చేయాలని సూచించారు. పల్లె పండుగలో సీసీ రోడ్లు, తారు రోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా సిటిజన్ నాలెడ్జ్ బోర్డులు అందరికీ తెలిసేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు.

లిజాబ్ కార్డులు తొలగించడం పట్ల కలెక్టర్ సీరియస్ - ఎంపిడిఓ కు షోకాజ్ నోటీసలి


